తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
20 ఫిబ్రవరి 2025
సంపుటి : 239
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ ఘనంగా నివాళి

- శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకం
- ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు

హైదరాబాద్, తరంగాలు

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

-మిగతా 3 లో

# ₹ తెలంగాణకు 231.75 కోట్లు



### వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

- మొత్తం 1554.99 కోట్లు విడుదల
- అత్యధికంగా ఏపీకి 608.08 కోట్లిచ్చిన కేంద్రం
- ఏపీ, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు



న్యూఢిల్లీ,తరంగాలు

గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై

-మిగతా 3 లో



## ఏప్రిల్ 27 బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- ప్రజా ఉత్సవంగా బీఆర్ఎస్ రజతోత్సవం
- ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కేటీఆర్

హైదరాబాద్,తరంగాలు

భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను

-మిగతా 3 లో



## సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

- భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్

న్యూఢిల్లీ,తరంగాలు

భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని

-మిగతా 3 లో



## ఢిల్లీ సీఎం పై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బీజేపీ
- ఆమోదించిన బీజేపీ శాసనసభ పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బీజేపీ భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం
- ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఏ పక్ష నేతలు

న్యూఢిల్లీ,తరంగాలు

ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేమ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని

-మిగతా 3 లో

## వందశాతం మళ్లీ మనదే అధికారం


- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి

-మిగతా 3 లో



## హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

- 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం

హైదారాబాద్,తరంగాలు

ప్రపంచ మంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లోనే

-మిగతా 3 లో

## పగటి కలలుకంటున్న గులాబీ నేతలు

- మళ్లీ అధికారంలోకి రావడం కళ
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,తరంగాలు

మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు

-మిగతా 3 లో


## రైతులకు కేంద్రం శుభవార్త

- 24న పీఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ,తరంగాలు

దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ. 2వేలు జమా కానున్నాయి.

-మిగతా 3 లో



# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

## కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే




**హైదరాబాద్,తరంగాలు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావు, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరపున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

# పాక్ బలూసచిస్తాన్‌లో కిరాతకం

## -ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చిన దుండగుడు

**లాహోర్,తరంగాలు**



పాకిస్థాన్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ తెలిపింది.

# లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

## -అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య



**సూర్యాపేట,తరంగాలు**

దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

## -పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న
## -వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం



**న్యూఢిల్లీ,తరంగాలు**

ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మానసం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్త్‌ల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు

## -ధీటుగా తిప్పికొట్టిన భారత్

**న్యూఢిల్లీ, తరంగాలు**



అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. 'ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు' అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగ మేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. 'కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది' అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

## -కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు
## -వీడియోను విడుదల చ ఏసిన ఎలన్ మస్క్

**వాషింగ్టన్,తరంగాలు**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# ప్రయాణికులకు శుభవార్త

## -హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

**హైదరాబాద్, తరంగాలు**




ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి తరువాయి)

27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు హాజరయ్యారు.

# ఢిల్లీ సీఎం పై వీడిన ఉత్కంఠ

(మొదటి తరువాయి)

మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# ఏప్రిల్ 27 బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

(మొదటి తరువాయి)

తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

## రైతులకు కేంద్రం శుభవార్త




(మొదటి తరువాయి)

ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

## ఆ నీళ్లను తాగొచ్చు: సీఎం యోగి



హైదరాబాద్ తరంగాలు

ప్రయాగ్ రాజ్ త్రివేణీ సంగమంలో బ్యాక్టీరియా ఉందన్న వార్తలను సీఎం యోగి ఆదిత్యనాథ్ కొట్టిపారేశారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే ఆ చోటు పవిత్రమైందని.. ఆ నీళ్లను తాగొచ్చని చెప్పారు. సనాతన ధర్మం, గంగామాతపై ఫేక్ వీడియోలు వైరల్ చేస్తున్నారని ఫైరయ్యారు. కాగా జనవరి 12, 13 తేదీల్లో మహాకుంభమేళా నీటిని పరిశీలించిన CPCB .. అందులో బ్యాక్టీరియా ఉందని, స్నానానికి పనికిరావని NGT కి నివేదిక ఇచ్చింది.

## తెలంగాణ కు 231.75 కోట్లు

(మొదటి తరువాయి)

అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ఃూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.

## ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ ఘనంగా నివాళి

(మొదటి తరువాయి)

భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

## సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

(మొదటి తరువాయి)

నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా.. దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. గతంలో న్యూఢిల్లీ, ముంబయి నగరాల్లో ఈ అందాల పోటీలు జరిగాయి. 71వ ఎడిషన్ ముంబయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాయి. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానిస్తుంది. గొప్ప చేనేత వారసత్వం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు.. అరుదైన వంటకాలు.. విభిన్నమైన కళా వారత్వం ఉన్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రకటించారు.

## పగటి కలలుకంటున్న గులాబీ నేతలు

(మొదటి తరువాయి)



వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

## సంపాదకీయం

# కూలుతున్న మహావృక్షం

భారతవని రాజకీయ మహావృక్షం భారత జాతీయ కాంగ్రెస్ క్రమేణా బలహీనపడుతోంది. పార్లమెంటులో ప్రభావశీలతను, ప్రజల్లో ఆకర్షణ శక్తిని కోల్పోతోంది. ఒకటి, రెండు మినహాయించి ప్రతీ ఎన్నికలలోనూ ఈ జాతీయ సంస్థ ప్రాబల్యం సన్నగిల్లుతోంది. దేశ జనాభాలో సగానికి మించి ఉన్న యువతతో మమేకం కాలేకపోతోంది. అసలు యువజనులను తన వైపు ఆకట్టుకోవడంలో సాఫల్య వైఫల్యాలు అటుంచి కనీసం వారిని తన రాజకీయ కార్యకలాపాలలో భాగస్వాములుగా చేసుకునేందుకు ఒక అడుగు కూడ ముందుకు వేయడం లేదు.దేశ ప్రగతి నిర్మాణ శక్తి యువతే కదా. అయినా యువ భారతీయులతో యువనేత రాహుల్‌గాంధీ సారథ్యంలో సైతం మమేకం కాలేకపోవడం కాంగ్రెస్ కష్టాలకు ఒక ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఒకప్పుడు అనునిత్యం వివిధ కార్యక్రమాలతో నిమగ్నమై నేటి తరానికి మేటి నాయకులను అందించిన యువజన కాంగ్రెస్ నేడు ఫెక్సీలకు కూడ పనికి రాకుండ పోగా, విద్యార్థి విభాగమైన ఎన్ఎస్‌యుఐ ఉనికినే కోల్పోయింది. గతంలో ఢిల్లీ కాంగ్రెస్‌లోనే కాదు జాతీయ స్థాయిలో రాహుల్‌గాంధీ యూత్ బ్రిగేడ్‌లో ప్రముఖుడుగా భాసించిన సందీప్ దీక్షిత్ ఘోర పరాజయం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మాత్రమే పరిమితమైన విషయం కానే కాదు. షీలా దీక్షిత్ తనయుడు అయిన సందీప్‌కు వచ్చిన ఓట్లు కాంగ్రెస్ పతనావస్థకు సంకేతం. మారిన, మారుతున్న లోకం పోకడలను అర్థం చేసుకోకుండా ఒకనాటి తమ అధికార దర్పంతో ఎక్కువ స్థానాలకు పట్టుబట్టడం, ఆ తర్వాత పరాజయం పాలై ప్రభావం కోల్పోవడం కాంగ్రెస్‌కు పరిపాటి అయిపోయింది. నిన్నగాక మొన్నటి దాకా తాము దేశాన్ని ఏలిన నాయకులమనే అభిజాత్యాన్ని కాంగ్రెస్ నేతలు వీడలేకపోతున్నారు. నాటి నవాబులూ సరిగ్గా ఇలానే వ్యవహరించేవారు. లక్నో నవాబుల వారసురాలుగా చెప్పుకున్న ఒక మహిళకు 1985లో రాజీవ్‌గాంధీ న్యూ ఢిల్లీలో ఒక బంగ్లాను కేటాయించారు. నవాబు వాజీద్ అలీ షా వారసురాలుగా తాను ఆ బంగ్లాలో ఉండడం తన వంశ స్థాయికి తగదని ఆమె తిరస్కరించారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు వేచి ఉండే గదిలో తొమ్మిది సంవత్సరాలు గడిపిన అనంతరం, ఆమెకు ఢిల్లీ శివారులోని ఒక నిర్మానుష్య శిథిల భవంతి అయిన మల్చ మహల్‌ను కేటాయించారు. తలుపులు లేని ఆ హర్మ్యంలో విద్యుత్ కాదు కదా కనీసం మంచి నీటి వసతి కూడ లేదు. అలా తాను ఇంకా నవాబు వంశస్థురాలుననే భ్రమల్లో ఆమె బతికింది. ఈ రకంగా అనేక మంది గడిచిపోయిన గతం నుంచి వర్తమానంలోకి రాకుండ భ్రమల్లో గడుపుతుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకగణం పరిస్థితి కూడ సరిగ్గా ఇదే విధంగా ఉంది.చెప్పవచ్చినదేమిటంటే యువతకు చేరువ కావడానికి ముమ్మరంగా ప్రయత్నించవలసిన కాంగ్రెస్ ఇంకా పురా వైభవ స్మృతులలోనే మునిగి తేలుతోంది. ప్రత్యర్థి బిజెపి తన వాట్సాప్ విశ్వవిద్యాలయం ద్వారా దేశంలోనే కాదు విదేశాలలోని భారతీయ యువతను సైతం ఆకర్షించడంలో సఫలమయింది. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే వ్యూహాలు కేవలం కాగితాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. ప్రగతిశీల భావజాల ప్రాతిపదికపై పార్టీని పునర్నిర్మించేందుకై 7%-%-18 సంవత్సరాల వయసులోని నవతరాన్ని ఆకర్షించే దిశగా 'జవహర్ బాల మంచ్' (జె.బి.యం)ను నెలకొల్పాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు జారీ చేసిన ఆదేశాలను అధికారంలో ఉన్న తెలంగాణలోనే పట్టించుకోవడం లేదంటే కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉన్నదో ఉహించుకోవచ్చు. ఇక రాహుల్‌గాంధీ నిత్యం ఉద్ఘాటిస్తుండే సైద్ధాంతిక విధానాలు ఆయన్ను అనుసరిస్తున్న ఎంత మంది నాయకులకు అర్థమవుతున్నాయనేది ఒక అంతు చిక్కని ప్రశ్న. యువ కిశోరాలుగా దేశాన్ని ఆకర్షించిన కన్హయ కుమార్, హర్థిక్ పటేల్, జిగ్నేష్ మేవానీలను సరైన రీతిలో వినియోగించుకోలేదు. ఇదే కన్హయ కుమార్ బిజెపిలో చేరి ఉంటే ఆ పార్టీ అతన్ని ఏ విధంగా ఉపయోగించుకునేదో ఒక్కసారి అలోచించాలి. ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో యువతలో బలమైన సంస్థాగతమైన పట్టు కలిగి ఉండి మజ్లిస్, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలను దీటుగా ఎదుర్కొన్న హైద్రాబాద్ నగర కాంగ్రెస్ విభాగం నేడు నిర్వీర్యమైపోయింది. పార్టీ నిర్మాణాన్ని పక్కన పెడితే నగర కాంగ్రెస్ అధ్యక్షుడు రోహణ్‌రెడ్డి కనీసం కార్యవర్గాన్ని కూడ నియమించుకోలేకపోతున్నారు. దీన్ని బట్టి కాంగ్రెస్ కార్యకలాపాలు ఏ రీతిలో ఉన్నాయో ఉహించుకోవచ్చు. తెలంగాణలో వారసత్వంగానైనా కొంత మంది యువనేతలు శాసనసభకు ఎన్నికయినప్పటికి పార్టీ పట్ల వారి విధేయత ఎంత అనేది ఒక అంతుబట్టని ప్రశ్న. కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు ఎవరైనా విదేశీ పర్యటనలకు వస్తే వారిని కలుసుకోవడానికి ప్రవాసులు ఇష్టపడడం లేదు. పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల నాయకగణం కూడా తమ విదేశీ పర్యటనల్లో జనాలను కలుసుకోవడానికి ఇష్టపడకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?


1999లో ఢిల్లీలో కురిసిన భారీ వర్షాలకు 24, అక్బర్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం ఆవరణలోని ఒక మహా వృక్షం తన నీడలో ఉన్న ఒక చిన్న మందిరంపై కూలిపోవడాన్ని అపశకునంగా అనేక మంది భావించారు. సంవత్సరాల తరబడి వేళ్ళు దెబ్బతిన్న చెట్టు ఒక్క పది నిమిషాల వర్షానికి కూలిపోవడం అశ్చర్యం కాదని ఆ సందర్భంగా సోనియాగాంధీ వ్యాఖ్యానించారని చెబుతారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అనే మహా వృక్షం వేళ్ళన్నీ కూడ పూర్తిగా దెబ్బతిని కూలిపోతోంది. ఈ పతన క్రమంలో అక్కడక్కడ మిగిలి ఉన్న పచ్చని కాండాన్ని చూసి మురిసిపోతే ఎలా?

# సమర్థ నాయకత్వమే కాంగ్రెస్ సమస్య !



గుర్రం ఎంత వడిగలదైనా..రౌతు సరిగా లేకపోతే అది కుంటుతూ నడుస్తుందని సామెత. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అదే. కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వమే ఇప్పుడు లోపం. దానిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేయడంలో రాహుల్ పెద్దగా పని చేయడం లేదు. ఆయన ఛరిష్మా పనిచేయడం లేదు. గత పార్లమెంట్‌లో ప్రతిపక్షహోదా కూడా దక్కని పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష మోదా కల్పించారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాందీ ప్రతిపక్షనేతగా ఉన్నారు. అయితే ఆయనక ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర ఆహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జేడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బిహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. 2014కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్సు బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి.

# పంచాయతీరాజ్ సార్థకమయ్యేది ఎలా?




73, 74వ రాజ్యాంగ సవరణ జరిగి 30 సంవత్సరాలు అయినా, పంచాయతీరాజ్, పట్టణ సంస్థల 29 అంశాలకు సంబంధించిన నిధులు, విధులు, సిబ్బంది నియామకం జరగలేదు. పంచాయతీరాజ్‌లో అదనంగా జడ్పీటీసీలు, ఎంపీటీసీల వ్యవస్థ ప్రవేశపెట్టడం పలు వివాదాలకు దారితీసింది. గతంలో పంచాయతీలు, మండల పరిషత్‌లకుబీ మండల పరిషత్, జిల్లా పరిషత్‌కు అనుసంధానం ఉండేది. నేడు అది కరువైంది. 2002లో నాటి ప్రభుత్వం రెవెన్యూ అధికారులను కూడా పంచాయతీలకు అప్పగించి గ్రామపంచాయతీలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంది. దీన్ని పంచాయతీరాజ్ ప్రజాప్రతినిధులు, ప్రజలు స్వాగతించారు. కానీ 2007లో ప్రభుత్వం మారగానే రెవెన్యూ వ్యవస్థను తిరిగి పంచాయతీల నుంచి విడగొట్టారు. దీంతో గౌరవ వేతనం మీద రెవెన్యూ శాఖలో పార్ట్ టైంగా పని చేసినవారు 2002లో పంచాయతీ కార్యదర్శులుగా శాశ్వత ఉద్యోగిగా లబ్ధి పొందారు. కానీ తిరిగి రెవెన్యూ శాఖకు వెళ్లిపోయారు. ఇది పంచాయతీరాజ్ శాఖలోని ఉద్యోగులకు కాకుండా రెవెన్యూ శాఖ సిబ్బందికి ఉపయోగపడింది. 2019లో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ పరిపాలన బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పి, గ్రామ సచివాలయం వ్యవస్థను ప్రవేశపెట్టి, అందులో సుమారు లక్షా పాతికవేల మందిని నియమించారు. అంతేగాక సుమారు రెండు లక్షల మంది వాలంటీర్లను కూడా నియమించారు. కానీ, సదరు గ్రామ సచివాలయాన్ని పంచాయతీరాజ్ శాఖ నుంచి విడగొట్టి వేరొక శాఖ ఏర్పాటు చేశారు. అంటే ప్రజా సంక్షేమం గ్రామ పంచాయతీల ద్వారా కాకుండా వేరొక శాఖ ద్వారా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది చాలా బాధాకరంనేటి కూటమి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆలోచించడం సముచితమే. ఈ సందర్భంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో అటు పరిపాలనాపరంగా, వ్యవస్థాపరంగా జరగవలసిన మార్పులేమిటో చూద్దాం. నేడు జిల్లా పరిషత్, మండల పరిషత్ ద్వారా గ్రామీణ వ్యవస్థకు సంబంధించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే కలెక్టర్, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పరిపాలన వ్యవస్థ కొనసాగుతోంది. ఈ రెండు వ్యవస్థలు కూడా పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏర్పాటయినవే. రాజ్యాంగ సవరణ ప్రకారం 29 శాఖలకు సంబంధించిన సిబ్బందిని కూడా పంచాయతీరాజ్ సంస్థల పరిధిలోకి తేవాల్సిన సందర్భంలో పటిష్ఠమైన అధికార వ్యవస్థ ఉండాలి. అందుకు గ్రామ, మండల, డివిజనల్, జిల్లా, రాష్ట్ర శాఖలో ఏ విధంగా మార్పులు చేస్తే బాగుంటుందో పరిశీలిద్దాం. గ్రామపంచాయతీ కార్యదర్శి పేరును కార్యనిర్వహణ అధికారిగా గతంలో ఉన్నట్టుగానే పునరుద్ధరించాలి. పంచాయతీ కార్యదర్శి గ్రేడ్‌లోని ఆరు వ్యవస్థలను మూడుగా కుదించాలి. గతంలోని గ్రేడ్%-%1, గ్రేడ్%-%2 పంచాయతీ కార్యదర్శిలను ఒక గ్రేడ్‌గాను (జోనల్ స్థాయి రిక్రూట్‌మెంట్)బీ మూడు, నాలుగు గ్రేడ్లను రెండో గ్రేడ్‌గానుబీ ఐదు ఆరు గ్రేడ్‌లను మూడో గ్రేడు (జిల్లా గ్రేడ్లుగా)గా మార్పు చేయాలి. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పేరును మండల ముఖ్య కార్యనిర్వహణాధికారిగా మార్పు చేయాలి. ప్రతి మండలంలో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి ఒక మండల విస్తరణ అధికారి పోస్టు మంజూరు చేసి, దానికి మండల పంచాయతీరాజ్ సంక్షేమ అధికారిగా పేరు పెట్టాలి. అలాగే నేడున్న విస్తరణాధికారి పేరును మండల పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్పు చేయాలి. ఈ మండల పంచాయతీ అభివృద్ధి అధికారులు డివిజనల్ పంచాయతీ అధికారి ఆధీనంలో పనిచేయాలి. ఇక డివిజనల్ స్థాయిలో ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారికి గ్రామ సచివాలయం, గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యక్రమాల విధులను పరిరక్షించే బాధ్యతను అప్పగించాలి. నేడున్న డివిజనల్ అభివృద్ధి అధికారి పోస్టును మండల పరిషత్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారుల ద్వారా 1:1 శాతంతో భర్తీ చేయాలి. అలాగే జిల్లా స్థాయిలోని జిల్లా పంచాయతీ అధికారి హెూదాను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి హెూదాతో సమానం చేయాలి. జిల్లా పంచాయతీ అధికారి పేరును కూడా జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా మార్పు చేయాలి. జిల్లా పరిషత్‌లో గల జిల్లా కార్యనిర్వాహణాధికారి, జిల్లా పంచాయతీ కార్యనిర్వహణాధికారి పోస్టులను డివిజనల్ అభివృద్ధి అధికారులతో భర్తీ చేయాలి. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణాధికారి పోస్టులను పరస్పరం బదిలీ చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలి. జిల్లా ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి పోస్టులను కూడా డివిజనల్ అభివృద్ధి అధికారులతో పరస్పర బదిలీ విధానంగా ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లా పరిషత్‌లోను జిల్లా పంచాయతీ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో గణాంక అధికారి పోస్టులను మంజూరు చేయాలి. జిల్లా పరిషత్‌లోని గణాంక అధికారి, జిల్లా పంచాయతీ కార్యాలయం అధికారులను పరస్పరం బదిలీ చేసే విధానం ఏర్పాటు చేయాలి. రాష్ట్రస్థాయిలోకి వచ్చేసరికి కమిషనర్ పంచాయతీరాజ్ కార్యాలయంలోని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో నేడున్న ద్వంద్వ పరిపాలన విధానాన్ని తొలగించి, ఒకే గూడు కింద పరిపాలన తీసుకురావాలి. కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌కు పంచాయతీరాజ్ విభాగం నుంచి సహకారం అందించడానికి ఒక అదనపు కమిషనర్, అలాగే గ్రామీణ అభివృద్ధి విషయాలలో సహకారం అందించటానికి మరొక అదనపు కమిషనర్‌ను ఏర్పాటు చేయాలి. గ్రామీణాభివృద్ధి విభాగంలో రెండు జాయింట్ కమిషనర్ పోస్టులు, 4 ఉప కమిషనర్లు, 8 సహాయక కమిషనర్లతో పాటు 12 సెక్షన్లు ఏర్పాటు చేయాలి. అలాగే పంచాయతీ విభాగంలో ఇద్దరు జాయింట్ కమిషనర్ల పోస్టులు, నాలుగు ఉప కమిషనర్లు, 8 సహాయక కమిషనర్లతో పాటు 12 సెక్షన్లను ఏర్పాటు చేయాలి. ఈ పోస్టులను క్రింది స్థాయి అధికారులతో భర్తీ చేయాలి. ప్రతి సెక్షన్‌కు ఒక పరిపాలన అధికారి, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ఉండాలి. అలాగే అదనంగా 12 డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులను కూడా ఏర్పాటుచేసి వారి సేవలను ఉపయోగించుకోవాలి.

# త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తీరుస్తాం

**-అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**మేడిపల్లి, 19 ఫిబ్రవరి, తరంగాలు**
రానున్న 18 నెలల్లో ఉప్పల్ ఘట్కేసర్ ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి బోడుప్పల్ ప్రజల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తారని రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కేశవ నగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయంలో ఏర్పాటు చేసిన హోమంలో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కేశవ్ నగర్ కాలనీవాసులు మంత్రికి పూర్ణకుంభంతో మంగళహారతితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అరుదుగా ఉండే కాశీ విశ్వనాధుని ఆలయాన్ని బోడుప్పల్ ప్రాంతంలో నిర్మించిన ధర్మకర్తలకు కాలనీ ప్రజలకు నా అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారిని చల్లగా చూడాలని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇల్లు కట్టించి అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో హామీ ఇచ్చిన అన్ని సంక్షేమ పథకాలను ఒకటొకటిగా అమలు చేస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్,, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కాలనీ పెద్దలు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ సద్భావన యాత్ర


**-ముఖ్య అతిథి శేరి సతీష్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు**
**-చత్రపతి శివాజీ అందరి వాడు ఆదర్శ పరిపాలకుడు**
**-బిజెపి నేతలు ఛత్రపతి శివాజీని తమ నేత అనుకోవడం పొరపాటు**
**-యుద్ధ రంగంలో నిస్వార్థ పోరాట యోధుడు**
**-యుద్ధంలో ఓడిన శత్రు సైన్యాలకు సహకరించే నేత**
**-చరిత్ర తిరగ రాసిన యోధున్ని ఆదర్శంగా తీసుకోవాలి**





**కూకట్ పల్లి 19 ఫిబ్రవరి, తరంగాలు**
చత్రపతి శివాజీ అందరి నాయకుడని బిజెపి నేతలు మాత్రం శివాజీ తమ నేత అని ప్రచారం చేసుకోవడం వారి స్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. చత్రపతి శివాజీ ప్రజలకు ఎనలేని సేవలందించి ఆదర్శ పరిపాలకుడిగా సత్ప్రవర్తనతో పరిపాలన అందించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్ నుండి రోడ్ నెంబర్ 1 లో జరిగిన జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయని అన్నారు. సుధీర్యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. సుదీర్ఘ కాలం యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. లౌకిక పాలకుడు. శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారు.అనేక మసీద్ లు నిర్మించిన హిందు పాలకుడు. మనువాదం అమలులో లేదన్నారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైకల్, రాజేష్ గౌడ్, లక్ష్మి, అశోక్ ముదిరాజ్, కిట్టు, రాజు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామ కృష్ణారెడ్డి, సుభాష్,శివాజీ స్టాచ్ సభ్యులు రాజ్ కుమార్ జాదవ్,సురేష్ జాదవ్, భారీ సంఖ్యలో యువకులు యువతులు చత్రపతి శివాజీ అభిమానులు ఎన్ సీసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగిద్దాం.. నారోజూ కుమారస్వామి చారి



**మహేశ్వరం నియోజకవర్గం**
**19 ఫిబ్రవరి, తరంగాలు**
చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అల్మాస్ గూడ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అల్మాస్గూడ లోని శివాజీ చౌక్ వద్ద ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నా రోజు కుమారస్వామి చారి తోపాటు బడంగ్పేట్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని పాటిస్తూ, సనాతన ధర్మాన్ని కాపాడుతూ ముష్కరులను తరిమికొట్టి వాళ్ళ గుండెల్లో సింహ స్వప్నంలా మెదలాడి తన రాజ్యములో స్త్రీ లను తోబుట్టిన సోదరి లాగ అమ్మ కిచ్చిన మాటను నిలబెట్టు టకు హిందూ ధర్మం కోసం నిరంతరం పాటు పడుతూ హిందూ ధర్మ స్థాపనకోసం తన ప్రాణాన్ని సహితం లెక్క చేయకుండా ప్రజలకు పోరాట స్ఫూర్తి నింపి అటువంటి మహనీయుడని మత మార్పిడులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండ హిందూ ధర్మన్ని భారత జాతికి నేర్పిన గొప్ప వ్యక్తి అని తన ఆశయాలను పాటిస్తూ మనందరమూ కూడా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సంగం ప్రధాన కార్యదర్శ బండి కట్ల వెంకట చారి , భరత్ చారి, సురేంద్ర చారి, వెంకట చారి, శ్రీనివాస చారి, వెంకటేశ్ చారి, ఇతర నాయకులు, విద్యార్థులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ395 జయంతి ఘనంగా నిర్వహించారు



**19 ఫిబ్రవరి, తరంగాలు టేక్మాల్**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో చత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా టేక్మాల్ మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు జై శివాజీ జై భవాని అంటూ నినాదాలు చేశారు, పార్టీలకు అతీథంగా టేక్మాల్ బస్టాండ్ లో చత్రపతి మహారాజ్ ఫోటోకు పూలమాల వేసి కొబ్బరి కొట్టి చత్రపతి చేసిన జ్ఞాపకార్థం తెలుసుకొని చత్రపతి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో , మండల యువజన అధ్యక్షులు భాస్కర్, నిమ్మ రమేష్, భక్తుల కిషోర్, తలారి అశోక్, పాపయ్య,సాగర్, యాదయ్య మరియు గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

## దౌల్తాబాద్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**19 ఫిబ్రవరి, తరంగాలు**
దౌల్తాబాద్ లో స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద నుండి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మరియు దౌల్తాబాద్ యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ నిజమైన ధర్మ రక్షకుడని, హిందూ దేవాలయాలను కాపాడేందుకు, హిందూ మహిళల రక్షణ కోసం జీవితాంతం పోరాడిన యోధుడని కొనియాడారు. మొఘల్ చక్రవర్తుల కాలంలో హిందూ ధర్మంపై జరిగిన దాడులను గుర్తుచేస్తూ, శివాజీ తల్లి జిజియా బాయి ప్రేరణతో పెరిగి, ధర్మాన్ని పరిరక్షించేందుకు సమర్థుడైన రాజు అయ్యారని తెలిపారు. మహిళల రక్షణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు స్థానిక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నీలకంఠుడి ఆశీర్వాదంతో నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలి

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**19 ఫిబ్రవరి, తరంగాలు వనపర్తి జిల్లా**
ఆ..ఆదిదేవుడు, నీలకంటేశ్వరుని ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో సస్య శ్యామలంగా, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరుకున్నారు బుధవారం వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ శివాలయంలో నిర్వహించిన శివ స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాలాధారణ వ్రత దీక్ష కార్యక్రమం మనుషలలోని దుర్గుణాలను దూరం చేసి దైవచింతనను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన ఇరుముడి మహోత్సవ కార్యక్రమం నిర్వాహకులకు 50 వేల రూపాయలను విరాళం గా అందజేశారుకార్యక్రమంలో మాలాధారణ గురుస్వాములు, శివ స్వాములు పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అర్హత కలిగిన విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత






**పెద్దవంగర**
**19 ఫిబ్రవరి, తరంగాలు**
దేశవ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులకు నవంబర్ 2024లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో పెద్దవంగర మండల జడ్పీహెచ్ఎస్ చిట్యాల గ్రామానికి చెందిన విద్యార్థులు వర్రె వర్షిత్,ఆవుల తరుణ్ అర్హత సాధించారు మరియు మండలంలోని చిట్యాల విద్యార్థులు మాత్రమే అర్హత సాధించడం కొస మెరుపు. ఇందులో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12000రూపాయల చొప్పున స్కాలర్షిప్ నాలుగు సంవత్సరాలు అందివ్వడం జరుగుతుంది మొత్తంగా 48 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్రోజు విజయకుమార్ అర్హత సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది ఇంకా వారు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనం....






**19 ఫిబ్రవరి, తరంగాలు .కామారెడ్డి జిల్లా**
పట్టణంలోని సత్యకన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులతో ముఖాముఖి సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్. లక్ష్మీ కాంతారావు. మదన్ మోహన్ రావు హాజరై నిరుద్యోగుల పోరాటం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది పట్టభద్రులంతా ఏకమై తమ మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి భారీ మెజార్టీతో గెలిపించుకొని పట్టబద్రుల సమస్యలు పరిష్కరించుకోవాలి అన్నారు.

# ప్రశ్నించే గొంతుకు పట్టాం కడుదాం

**-ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోరు అందుకున్న బిజెపి పార్టీ నాయకులు**
**-భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తొగుట రవీందర్**



**దుబ్బాక:19 ఫిబ్రవరి, తరంగాలు**
సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి లో 4,5 వార్డులో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తొగుట రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఉపాధ్యాయులను కలసి బిజెపి మొదటి ప్రాధాన్యత ఓటు అంజిరెడ్డికి వేయాల్సిందిగా కోరడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగలపల్లి నాగరాజు, ఎద్దు మహేష్, దొబ్బల కరుణాకర్, బిజ్జా నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్నా ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి.




**19 ఫిబ్రవరి, తరంగాలు మెదక్ జిల్లా :**
కౌండిన్యుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుకా మాత (ఎల్లమ్మ) ఆశీస్సులు ఎల్లప్పుడు కలిగి ఉండాలని మంగళవారం మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు అనుగుణంగాఆథ్యాత్మిక చింతనతోనే పసుపు కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను తయారు చేసి మహిళలు నూతన వస్త్రాలు దరించిన నెత్తిన పెట్టుకుని ప్రధాన వీదుల గుండా ఊరేగించారు. ఈ బోనాలు ఉరేగింపులో పోతరాజుల,శివ సత్తులవిన్యాసాలు, జనగామ మహిళల కోలాటం ,యువకుల నృత్యాలు. శివసత్తుల పూనకాలు డబ్బు వాయిద్యాల మధ్య మరియు డిజే సౌండ్ తో పుర వీదుల గుండా తరులుతు యువకుల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా బోనాలను అమ్మవారికి సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్,ఆలయ చైర్మన్ విద్యాధర్ గౌడ్, మాజీమున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున్,మాడురి కృష్ణ గౌడ్ , ఆరేళ్ళ జనార్ధన్ గౌడ్, మంగ అశోక్ గౌడ్ , నర్సింలు గౌడ్ , ముత్యం గౌడ్ . మంగ నారాగౌడ్, శంకర్ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ సత్యం గౌడ్ తదితరులు గౌడ సంఘం సభ్యులు, మహిళలు భారి ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నవార్వాల్ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు



**గండీడ్ 19 ఫిబ్రవరి, తరంగాలు**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చత్రపతి శివాజీ మహారాజ్ 1630 సంవత్సరం ఫిబ్రవరి 19 న వైశాఖ మాస శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్నం దగ్గర శివనేరి కోటలో షాహాజి జిజియా బాయి దంపతులకు జన్మించాడు వీరు మహారాష్ట్రలోని వ్యవసాయం చేసుకునే కుటుంబానికి చెందినవారు శివాజీ తల్లి జిజియా బాయి క్షత్రియ వంశానికి చెందిన ఆడపడుచు శివాజీకి ముందు పుట్టిన అందరూ మృతిచెందగా పూజించే దేవత అయిన శివై పార్వతి పేరు శివాజీకి పెట్టింది షాహాజి నిజాంలను ఓడించి గెలుచుకున్న ప్రాంతాల్లో సామ్రాజ్యాన్ని నెలకొల్పడానికి ప్రయత్నిస్తుండగా మొగలులు ఆదిల్షాతో కలిసి షాహజీని ఓడించారు షాహాజీ పూణేలో తన జాగిరు వ్యవహారాలను తన భార్యకు అప్పగించి శివాజీకి రాజనీతి వ్యవహారాలను నేర్పడానికి కొందరు ముఖ్య అనుచరులతో కలిసి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి బెంగళూరు జాగీర్ కు వెళ్ళాడు శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన ప్రజల పైన ప్రేమ కలుగునట్లు యుద్ధభక్తులు నేర్పించి చిన్నప్పటినుంచి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింపజేసింది పరమత సహనం స్త్రీల పట్ల గౌరవం తన తల్లి వద్దని నేర్చుకున్నాడు తన తండ్రి పొందిన పరాజ్యాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆనాటి కాలంలో శివాజీ యుద్ధ మరియు సకల విద్యలు తెలుసుకున్న శివాజీ మరాఠ సామ్రాజ్య స్థాపన లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడు కొన్నాళ్లకు 50,000 మంది బలగంతో దక్షిణ రాష్ట్రాలపై దండయాత్ర చేసి వెల్లూరు గింగీ వివిధ ప్రాంతాలను సొంతం చేసుకున్నాడు సుదీర్ఘ యుద్ధ కాలంలో ఎన్నో యుద్ధాలు చేసిన పవిత్ర స్థలం ధ్వంసం చేయలేదు యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేని వారికి స్త్రీలకు పసివారికి సహాయం చేశాడు శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి అని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాటు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విధంగా గౌరవించబడ్డారు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం అంకితభావంతో మచ్చలేని వ్యక్తిత్వంతో ప్రజలందరికీ మరియు హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి విశాల మరాఠీ నెలకొల్పిన చత్రపతి శివాజీ ఏప్రిల్ 3, 1680 సంవత్సరం న రాయగడ్ కోటలో మరణించాడు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య కె.మల్లేష్,కె.వెంకటయ్య,కె సికిందర్, దాసరి వెంకటేష్ (ఖరాబర్ ), చిట్యాల చిన్న కృష్ణయ్య, వెన్నచేడ్ బాలకృష్ణ, గొడుగు కృష్ణ,మంగలి రామకృష్ణ, సానేం రాజు, చిట్యాల శ్రీనివాస్, చిట్యాల పెద్ద కృష్ణయ్య, కొండమోని శ్రీహరి, కొండమోని హనుమంతు, పల్లె రమేష్, నంచర్ల కృష్ణ, నంచర్ల చెన్నయ్య, గడ్డమీది కేశవులు, గడ్డమీది ఆంజనేయులు, దాసరి రాములు, సానేం పవన్, కార్తీక్ గౌడ్, బోయిని మహిపాల్, గొల్ల వెంకటేష్ & శ్రీశైలం, కట్టెల సాయిరాం, పి వెంకట్ రెడ్డి గొల్ల చెన్నయ్య గళ్ళ కేశవులు అంగడి భాను మరియు శివ స్వాములు బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు వ్యవసాయ మంత్రి తుమ్మల చొరవ తీసుకోవాలి.




**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.**

**ఏన్కూర్ 19 ఫిబ్రవరి, తరంగాలు**
ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం ఏన్కూర్ మిర్చి మార్కెట్ తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ మిర్చి రైతులకు వైరస్ తెగుళ్ళ నల్లిమూలంగా నష్టం జరిగిందని, మరోవైపు మార్కెట్లో సరి అయిన ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. అంతర్జాతీయ ఎగుమతులపై ఆధారపడి మిర్చి సాగు చేయాల్సివచ్చిన నేపథ్యంలో అంతర్జాతీయ యుగమతులు ఎవడు దిగుడుపై రైతులకు సరియైన అవగాహన లేకపోవడం, నూతన వైరస్ తెగుళ్ళ వాతావరణ మార్పులు మూలంగా సంభవిస్తున్న నష్టం, సరి అయిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు ధరల నియంత్రణ లేకపోవడం రైతులను బలి తీసుకుంటున్న పరిస్థితుల్లో సమగ్ర మిర్చీ సాగు విధానం రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంది అని అన్నారు. మిర్చి పంటను ఆహార పంటగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పంటల జాబితా మిర్చి పంట చేర్చి క్వింటాకు 25 వేల రూపాయల మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నా ఫీడ్ మార్కెడ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. ఖమ్మంలో మిర్చి బోర్డ్ ఏర్పాటు చేయాలని, మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా మంత్రులు స్పష్టమైన వైఖరి బహిరంగ పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏనుకూరు మండల కార్యదర్శి దొంతిబోయిన నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య లక్ష్మ, నేలపట్ల వెంకటేశ్వరరావు, డి వెంకటేష్ పి వెంకన్న రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ముఖ్యమంత్రి కి పోస్టు ద్వారా లేఖలు



**19 ఫిబ్రవరి, తరంగాలు ,గోదావరిఖని న్యూస్**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో.. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరగాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గల్లి నుండి ఢిల్లీ దాకా తొలి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులందరికి న్యాయం చేయాలని అలాగే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే ఉద్యమకారులకు తగిన న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది, ఉద్యమకారుల హామీని ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మరియు హెల్త్ కార్డులు, ఎఫ్ఐఆర్ నమోదైన ప్రతి ఉద్యమకారుడికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం తదితర హామీలను అమలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి కి రామగుండం నియోజకవర్గం నుండి సుమారు 200 పోస్టు కార్డులను గోదావరిఖనిలోని తపాలా కార్యాలయంలో పోస్ట్ కార్డులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కనుకుంట్ల రమేష్, ఈదునూరి నర్సింగ్, కోరే శంకర్ దాసరి శంకర్, జనగామ స్వామి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో వేద పండితులకు సన్మానం

**చల్లా రవీందర్ రెడ్డి**



**19 ఫిబ్రవరి, తరంగాలు గోదావరిఖని న్యూస్**
స్థానిక జవహర్ నగర్ లోని శ్రీ జయ దుర్గ దేవి ఆలయంలో గత ఆరు రోజులుగా మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ స్నేహలత ఆధ్వర్యంలో అమ్మవారి హెూమ సహిత చండీ యాగాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం గోదావరిఖని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ యొక్క యాగంలో పాల్గొన్న ప్రత్యేక పూజలు చేసిన వేద పండితులకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ వారి ఆధ్వర్యంలో శ్రీ రమణనంద భారతి స్వామి తో పాటు మరో 30 మంది వేద పండితులకు ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే వారికి 2025 సం"ర పంచాంగాలను శ్రీ రాంబట్ల శివశర్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యవర్గ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, జాతీయ అన్నదాన కమిటీ సభ్యులు అబ్బ గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి, పరస రామస్వామి, వద్దేపల్లి దినేష్, అబ్బా అరుణ, బంగారి రమ,శ్రీలత, మానస తో పాటు భక్తులు, సేవకులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా రిలియన్స్..


### హురున్ జాబితాలో వరుసగా నాలుగోసారి..!




రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది భారత్‌లో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. కంపెనీ రూ.17.5లక్షల కోట్లతో బర్గండి ప్రైవేట్, హురున్ ఇండియా-500 జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. టీసీఎస్ కంపెనీ రూ.16.1లక్షల కోట్లతో రెండోస్థానంలో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.14.2లక్షల కోట్లతో మూడోస్థానంలో ఉన్నది. రిలయన్స్ వాల్యుయేషన్ ఏడాదిలో 12శాతం పెరగ్గా.. టీసీఎస్ వాల్యుయేషన్ 30శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 26శాతం పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాల్యుయేషన్ పరంగా అత్యధికంగా లాభపడింది. సంవత్సరంలో విలువ 297శాతం పెరిగింది. అలాగే, ఐనాక్స్ విండ్, జెప్టో వాల్యుయేషన్ సైతం దాదాపు మూడు రెట్లు పెరిగాయి.భారతీయ ఎయిర్‌టెల్ రెండుస్థానాలు ఎగబాకి.. తొలిసారిగా తొలి ఐదుస్థానంలోకి దూసుకెళ్లింది. కంపెనీ విలువ 75శాతం పెరిగి.. రూ.9.74లక్షల కోట్లకు చేరింది. మరో వైపు ఐవోపీకి సన్నాహాలు చేస్తున్న ఎన్ఎస్ఈ సంస్థ విలువ రూ.4.7లక్షల కోట్లతో అన్‌లిస్టెడ్ కంపెనీల్లో అగ్రస్థానంలో ఉన్నది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, జోహో, జెరోధా, మేఘా ఇంజినీరింగ్, పార్లే ప్రొడక్ట్స్, ఇంటాస్ ఫార్మా, డ్రీమ్ 11, రేజర్ పే, అమాల్గమేషన్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2024 బర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 500 కంపెనీల మొత్తం విలువ రూ.324 లక్షల కోట్లు (సుమారు3.8 ట్రిలియన్ డాలర్లు). ఇది భారత్, యూఏఈ, ఇండోనేషియా, స్పెయిన్ ఆర్థిక వ్యవస్థల మొత్తం జీడీపీ కంటే ఎక్కువ. టాప్ 10 కంపెనీల మొత్తం విలువ సౌదీ అరేబియా జీడీపీ కంటే ఎక్కువకావడం గమనార్హం.

## బంగారం ప్రియులకు బ్యాడ్ న్యూస్.. పెరుగుతున్న ధరలు

దేశంలో బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. రానున్నది పెళ్లిళ్ల సీజన్. మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. రానున్న రోజుల్లో తులం బంగారం ధర లక్ష రూపాయల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి బంగారం ధరలు పరుగులు పెడుతూనే ఉన్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. తాజాగా ఫిబ్రవరి 19న దేశంలో బంగారం ధరలు పెరిగాయి. తులం బంగారంపై స్వల్పంగానే పెరిగినప్పటికీ ఇప్పటి వరకు భారీగానే పెరుగుతూ వస్తోంది. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.79,710 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,960 వద్ద కొనసాగుతోంది. ఈ ధరలు బుధవారం ఉదయం 6 గంటలకు నమోదైనవి. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.



**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు:**

-చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,710 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,960 ఉంది.

-ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,710 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,960 ఉంది.

-ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,860 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,110 ఉంది.

-హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,710 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,960 ఉంది.

-విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,710 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,960 వద్ద కొనసాగుతోంది.

-బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,710 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,960 ఉంది.

## 6.3 శాతమే వృద్ధి..!

### -ఎస్‌బిఐ రీసెర్చ్ అంచనా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత వృద్ధి రేటు 6.3 శాతానికే పరిమితం కావొచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రీసెర్చ్ అంచనా వేసింది. ఈ సంస్థ రిపోర్ట్ ప్రకారం.. కీలకమైన 34 సూచీల పరిశీలన చేయగా.. 6.2-6.3 శాతం మధ్య ఉండొచ్చని విశ్లేషించింది. ఎన్ఎస్ఒ గణంకాలు 6.4 శాతంతో పోల్చితే ఇది తక్కువ. గతేడాది మూడో త్రైమాసికంలో నెలకొన్న భౌగోళిక అనిశ్చిత్తులు, సరఫరా చెయిన్‌లో నెలకొన్న ఇబ్బందులు జిడిపిని మందగించేలా చేస్తున్నాయని ఎస్‌బిఐ తన రీసెర్చ్‌లో




పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ 6.5 శాతం వృద్ధిని నమోదు చేయవచ్చని ఇటీవల ఐఎంఎఫ్ అంచనా వేసింది. 2024-25లో భారత జిడిపి 6.4 శాతంగా, వచ్చే 2025-26లో 6.7 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. గడిచిన 2023-24లో భారత జిడిపి 8.2 శాతం వృద్ధిని కనబర్చింది. దీంతో పోల్చితే భారీగా తగ్గనుందని.. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల రిపోర్టులు స్పష్టం చేస్తోన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర బలహీనతలు కొనసాగుతున్నాయి. ఇటీవల పట్టణ వినిమయం పడిపోవడంతోనే కేంద్రం ఆదాయపు పన్ను శ్లాబును పెంచగా.. ఆర్‌బిఐ కూడా వడ్డీ రేట్లను తగ్గించింది. దీంతో మార్కెట్‌లో నగదు ప్రవాహం పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తోన్నాయి. కానీ.. పేదవాడి ఆదాయాలను పెంచే చర్యలు మాత్రం శూన్యంగా ఉండటంతో వృద్ధికి మద్దతు ఎలా లభిస్తుందని నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

## మూడో టైటిల్ పై రోహిత్ సేన గురి!

### ఛాంపియన్స్ ట్రోఫీనైనా ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోన్న ఇండియా

ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. టైటిల్ ఫేవరెట్?గా టీమ్ఇండియా బరిలోకి దిగుతోంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్ జట్టు అన్ని విభాగాల్లో పటిష్ఠంగా కనిపిస్తోంది. 2023లో వన్డే వరల్డ్?కప్ చేజార్చుకున్న టీమ్ఇండియా, ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీనైనా ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోంది. గురువారం బంగ్లాదేశ్?తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో భారత్ రెండుసార్లు విజేతగా నిలిచింది. 2002లో తొలిసారి సౌరభ్ గంగూలీ నాయకత్వంలో శ్రీలంకతో సంయుక్తంగా నెగ్గగా, 2013లో ధోనీ కెప్టెన్సీలో టైటిల్ దక్కించుకుంది ఈ టోర్నీలో 7ఎడిషన్లలో కలిపి భారత్ 29 మ్యాచ్?లు ఆడింది. అందులో 18 విజయాలు ఉండగా, 8 మ్యాచ్?ల్లో ఓడింది. మరో మూడింట్లో ఫలితం రాలేదు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అత్యధిక స్కోరు 331-7 (50 ఓవర్లు). 2013 ఎడిషన్?లో సౌతాఫ్రికాపై టీమ్ఇండియా ఈ స్కోర్ సాధించింది. ఇదే భారత్? హైయ్యెస్ట్ స్కోర్.



టీమ్ఇండియా అత్యల్ప స్కోరు 158-10 (30.3 ఓవర్లు). 2017 ఎడిషన్ ఫైనల్?లో పాకిస్థాన్?పై భారత్ అత్యల్ప స్కోర్ నమోదు చేసింది. 2017లో పాకిస్థాన్? (గ్రూప్ స్టేజ్)పై భారత్ 158 పరుగుల తేడాతో నెగ్గింది. పరుగుల పరంగా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్?కు ఇదే అతి పెద్ద విజయం అదే 2017 ఎడిషన్?లో బంగ్లాదేశ్?పై టీమ్ఇండియా 9 వికెట్ల తేడాతో నెగ్గింది. వికెట్ల పరంగా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్?కు ఇదే అతి పెద్ద విజయంఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా శిఖర్ ధావన్ టాప్?లో ఉన్నాడు. ధావన్ 10 మ్యాచ్?ల్లో 701 పరుగులు చేశాడుఅత్యధిక వ్యక్తిగత పరుగుల రికార్డు మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ పేరిట ఉంది. 2000లో గంగూలీ సౌతాఫ్రికాపై 141లి పరుగులు బాదాడు. ఎక్కువ సిక్స్?లు బాదింది కూడా గంగూలీనే. అతడు 17 సిక్స్?లతో టాప్?లో ఉన్నాడుఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా రవీంద్ర జడేజా టాప్?లో కొనసాగుతున్నాడు. జడ్డూ ఇప్పటివరకు 16 వికెట్లు నేలకూల్చాడుఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక సెంచరీలు బాదిన ప్లేయర్లుగా ధావన్, గంగూలీ ఉన్నారు. ఈ ఇద్దరూ చెరో 3 సెంచరీలు బాదారుకెప్టెన్?గా ఎక్కువ మ్యాచ్?లు నెగ్గిన రికార్డ్? కూడా గంగూలీ పేరిటే ఉంది. గంగూలీ 11మ్యాచ్?ల్లో టీమ్ఇండియాకు సారథ్యం వహించగా, 7సార్లు విజయం సాధించాడుఇక ఈసారి మూడో టైటిల్ వేటలో రోహిత్ సేన బరిలో దిగనుంది. గ్రూప్ స్టేజ్?లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ (ఫిబ్రవరి 23), న్యూజిలాండ్ (మార్చి 02)ను ఢీకొట్టనుంది. పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్?లన్నీ తటస్థ వేదిక దుబాయ్?లో ఆడనుంది.

## తొలి మ్యాచ్‌లోనే పాకిస్తాన్ ఘోర పరాజయం..

గత సీజన్ విజేత పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆతిథ్య జట్టు న్యూజిలాండ్ చేతిలో 60 పరుగుల తేడాతో ఓడిపోయింది. బుధవారం 321 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 47.2 ఓవర్లలో 260 పరుగులకు ఆలౌటైంది. విలియం ఓ'రూర్కే, మిచెల్ సాంట్నర్ తలా 3 వికెట్లు పడగొట్టారు. మ్యాట్ హెన్రీ 2 వికెట్లు పడగొట్టాడు.కరాచీలోని నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు టాస్ గెలిచి, బౌలింగ్ ఎంచుకుంది. న్యూజిలాండ్ 5 వికెట్లకు 320 పరుగులు చేసింది. న్యూజిలాండ్ తరఫున విల్ యంగ్ 107, టామ్ లాథమ్ 126, గ్లెన్ ఫిలిప్స్ 54 పరుగులు చేశారు. పాకిస్తాన్ బౌలర్లలో నసీమ్ షా 2 వికెట్లు పడగొట్టాడు. అబ్రార్ అహ్మద్, హరిస్ రవూఫ్ లకు కూడా తలా ఒక వికెట్ దక్కింది. పాకిస్తాన్ తరఫున ఖుష్దిల్ షా (69 పరుగులు), బాబర్ ఆజం (64 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించారు.సల్మాన్ అలీ అఘా 42 పరుగులు, ఫఖర్ జమాన్ 24 పరుగులు చేశారు.



# స్పోర్ట్స్

## ఐసీసీ ర్యాంకుల్లో శుభ్‌మన్ గిల్ హవా




ఐసీసీ తాజా వన్డే ర్యాకింగ్స్?లో టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ సత్తా చాటాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో అదరగొట్టిన ఈ స్టార్ క్రికెటర్ తొలిసారి కెరీర్?లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్?లో ఒక స్థానం మెరుగుపర్చుకొని 796 రేటింగ్స్?తో టాప్?లో కొనసాగుతున్నాడు. కొంత కాలంగా అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ ఆజమ్ (773 రేటింగ్స్) రెండో ప్లేస్?కు పడిపోయాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (761 రేటింగ్స్) మూడో స్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ (727 రేటింగ్స్) 6వ ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఇదిలా ఉండగా, వన్డేల్లో గిల్ టాప్ బ్యాటర్‌గా నిలవడం ఇది రెండోసారి. అంతకుముందు 2023లో వన్డే ప్రపంచకప్ జరుగుతున్న సమయంలోనూ బాబర్‌ను దాటి గిల్ నంబర్ వన్ పొజిషన్?కు దూసుకెళ్లాడు. రీసెంట్?గా భారత్?లో జరిగిన ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ అదరగొట్టి రికార్డుకెక్కాడు. మూడు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, అలాగే రెండు హాఫ్? సెంచరీలు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును అందుకున్నాడు. ఇదిలా ఉండగా, బౌలర్ల ర్యాంకింగ్స్?లో శ్రీలంక స్టార్ ప్లేయర్ మహీశ్ తీక్షణ నంబర్ వన్ పొజిషన్?కు చేరుకున్నాడు. అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను దాటి అతడు ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. నమీబియా ప్లేయర్ బెర్నార్డ్ స్కోల్జ్ మూడో స్థానాన్ని సాధించగా, టీమ్ఇండియా బౌలర్? కుల్‌దీప్ యాదవ్ నాలుగో స్థానానికి చేరుకన్నాడు. రీసెంట్?గా గిల్? కెరీర్?లో ఇది తనకు 50వ వన్డే మ్యాచ్?ను ఆడాడు. ఈ క్రమంలో భారత్ తరఫున 50వ వన్డేలో సెంచరీ సాధించిన తొలి బ్యాటర్?గా రికార్డుకెక్కాడు.గిల్ కన్నా ముందు ఏ భారత ఆటగాడు కూడా 50వ మ్యాచ్?లో శతకం బాదలేదు. 50 మ్యాచ్?ల్లోనే గిల్ 2500 పరుగుల మార్క్? దాటాడు. ఈ క్రమంలో వన్డేల్లో అత్యధిక వేగంగా ఈ మైలురాయి అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఇదివరకు ఈ రికార్డ్ సౌతాఫ్రికా బ్యాటర్ హాషీమ్ ఆమ్లా (51 మ్యాచ్?ల్లో) పేరిట ఉంది. తాజా మ్యాచ్?తో గిల్ ఆ రికార్డ్? బద్దలు కొట్టాడు. గిల్ వన్డేల్లో ఇప్పటివరకు 2587 పరుగులు చేశాడు.




# ఆ సంఘటనతో మారాను

'జీవితం అన్న తర్వాత ఒడిదుడుకులు సహజం. కుదుపులు లేకుండా ప్రయాణం సాగదు. నా జీవితంలో పెద్ద కుదుపు ఏడాది క్రితం జరిగిన యాక్సిడెంట్. దాని వల్ల చాలా విషయాలు నేర్చుకున్నా.' అంటున్నది అందాలభామ నభా నటేష్. నన్ను దోచుకుందువటే, ఇస్మార్ట్ శంకర్ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాలభామకు సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ సినిమాల రూపంలో పరాజయాలు పలకరించాయి. ఈ బాధ నుంచి తేరుకునే లోపే పుండుకు పుల్ల మొగుడు అన్న చందాన.. నభా నటేష్‌కు యాక్సిడెంట్ అయ్యింది. సర్జరీలు కూడా జరిగాయి. దాంతో ఓ ఏడాదిపాటు సినిమాలకు దూరం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం నభా తేరుకున్నది. ప్రస్తుతం నిఖిల్‌తో 'స్వయంభూ' సినిమా చేస్తూ బిజీగా ఉన్నది. ఇటీవల జిమ్‌లో తాను వర్కవుట్ చేస్తున్న ఓ ఫొటోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేసి, కామెంట్‌ని కూడా జత చేసింది నభా. 'యాక్సిడెంట్ తర్వాత, తిరిగి మామూలు స్థితికి రావడానికి చాలా శ్రమించా. ఆ క్షణంలోమానసికంగా ఎంతో బాధ అనుభవించా. ఫిట్‌నెస్ కోసం శ్రమించా. ఇప్పుడు నా శరీరంపై నాకు అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్ చేయడానికి ఇష్టపడుతున్నా. నటిగా ఉన్నప్పుడు తప్పదు కాబట్టి వ్యాయామం చేశా. ఇప్పుడు తప్పనిసరిగా వ్యాయామంచేస్తున్నా. ఈ యాక్సిడెంట్ వల్ల వర్కవుట్స్ విషయంలో నా ఆలోచనాధోరణి మారింది.' అని చెప్పుకొచ్చింది నభానటేష్.



# ఛత్రపతి శివాజీగా రిషబ్‌శెట్టి.. ఫస్ట్ లుక్ రిలీజ్

కాంతార సినిమాతో పాన్ ఇండియా వైడ్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు కన్నడ నటుడు రిషబ్ శెట్టి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీక్వెల్ తెరకెక్కించే పనిలో ఉన్నాడు. దీనితో పాటు తెలుగులో 'జై హనుమాన్' సినిమా చేస్తున్నారు. ఇదిలావుండగా.. ఆయన బాలీవుడ్ నుంచి వస్తున్న ఒక సినిమాలో ఛత్రపతి శివాజీ పాత్రలో నటించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.ఈ సినిమాకు 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్' అనే టైటిల్‌ను పెట్టారు మేకర్స్. ఇక నేడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమాకు సందీప్ సింగ్ దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమాను 2027 జనవరి 21న హిందీతో పాటు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# రజనీతో కలిసి ప్రత్యేకగీతం

హిందీ చిత్రసీమలో వరుస పరాజయాలు పలకరించడంతో ఇప్పుడు తమిళ ఇండస్ట్రీపై దృష్టి పెడుతున్నది అగ్ర కథానాయిక పూజా హెగ్డే. దళపతి విజయ్ 'జన నాయగన్', సూర్య 'రెట్రో' చిత్రాల్లో ఈ భామ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కోలీవుడ్‌లో ఈ సొగసరి మరో భారీ ఆఫర్‌ను దక్కించుకుంది. రజనీకాంత్ 'కూలీ' చిత్రంలో పూజాహెగ్డే స్పెషల్‌సాంగ్‌లో నర్తిస్తున్నదని తెలిసింది. ప్రస్తుతం ఈ పాట షూటింగ్ జరుగుతున్నదని, ఇందులో పూజాహెగ్డే నృత్యాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని మేకర్స్ అంటున్నారు.పూజాహెగ్డేకు ఐటెంసాంగ్స్ కొత్తేమి కాదు. గతంలో రంగస్థలం, ఎఫ్-3 చిత్రాల్లో ఈ అమ్మడు ప్రత్యేక గీతాల్లో మెరిసింది. ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం 'దేవ' బాక్సాఫీస్ వద్ద ఫెయిల్యూర్‌గా నిలవడంతో పూజాహెగ్డేకు నిరాశే ఎదురైంది. హిందీలో వరుస ఫ్లాపులను దృష్టిలో పెట్టుకొని ఇకపై దక్షిణాది సినిమాలకు ప్రాధాన్యతనివ్వాలనే ఆలోచనలో ఉందట పూజాహెగ్డే.

# రాజమౌళికి ఐ లవ్ యూ చెప్పిన రష్మి..

## వైరలవుతున్న పాత వీడియో



దిగ్గజ దర్శకుడు రాజమౌళి, యాంకర్ రష్మికి సంబంధించిన ఒక పాత వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మా టీవీ(ఇప్పుడు స్టార్ మా) వేదికగా అప్పట్లో 'యువ' అనే సీరియల్ వచ్చింది. ఈ సీరియల్‌లో వాసు, విశ్వ, కృష్ణుడు, యాంకర్ రష్మి గౌతమ్, కరుణ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. అన్నపూర్ణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అక్కినేని నాగార్జున ఈ సీరియల్‌ను నిర్మించగా.. సబీహ ఈ సీరియల్‌కి దర్శకత్వం వహించారు. 2008లో ఈ సీరియల్ ప్రసారమైంది. ఈ సీరియల్ ప్రమోషన్స్ కోసం రాజమౌళితో పాటు అనుష్కాను నటించమని నాగార్జున కోరగా.. ఇద్దరు యాక్సెప్ట్ చేయడంతో పాటు యువ సీరియల్‌లో కామియో పాత్రలో నటించారు.ఇందులో భాగంగానే రాజమౌళి రష్మి కలిసి నటించారు. వీరిద్దరిపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. ఐ లవ్ యూ అంటూ రాజమౌళికి రష్మికి ప్రపోజ్ చేస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. మరోవైపు అనుష్కా కూడా ఇందులో నాగలక్ష్మి అనే పాత్రలో మెరిసింది.

# ఐపీఎస్,ఐఎఎస్‌లు పాసవ్వొచ్చు..

## కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం



సినిమా ఇంద్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇంద్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య చెప్పుకోచ్చింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**